# నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/మల్యాలః** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట, మల్యాలలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు రమేష్,జిల్లా డిఆర్డీఓ రఘువరన్ తో కలిసి మంగళ వారం పరిశీలించారు. సహాయ కేంద్రం సిబ్బంది విధులు, అందిస్తున్న సేవలు,నామినేషన్ల సరళిని సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు.అనంతరం సిబ్బందికి పలు సూచనలుచేశారు.ఎంపిడివోస్వాతి, స్వప్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 03 డిసెంబరు, 2025 | పేజీలు :06


# ప్రణాళిక ప్రకారం చదివితేనే ఉన్నతస్థితి సాధ్యం

**ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లి మోడల్ స్కూల్, ధాన్యం కొనుగోలు కేంద్రం, నామినేషన్ కేంద్రాల తనిఖీ**

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్‌లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7 వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ స్కూల్ కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.

**నామినేషన్ కేంద్రాల పరిశీలన..**

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లి లోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. బోయినపల్లి జడ్పీ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు సూచనలు చేశారు.

**లారీలు అందుబాటులో ఉండాలి..**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, తూకం తనిఖీ చేశారు. రైతులకు అవసరమైన టార్పాలిన్, వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.

# 'ఎన్నికల' తీరుపై మంత్రి జూపల్లి చర్చ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో,జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం నిర్మల్ జిల్లాకు చేరుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గం ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు మంత్రి హాజరయ్యారు.అక్కడ కాంగ్రెస్ నాయకులు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి జూపల్లి కృష్ణారావు,శ్రీహరిరావు తో చర్చించారు.




కరీంనగర్ః ప్రజాసేవ, పరిపాలనలో విశిష్ట కృషిని గుర్తి స్తూ ప్రతిష్ఠాత్మక భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మంగళవారం టిఎన్‌జిఓ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.
ఇటీవల గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా కలెక్టర్ ఈ అవార్డును అందుకున్నారు.

# అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి



**ప్రజాపక్షం/ ముస్తాబాద్ :** ముస్తాబాద్‌పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం ఈరోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠినచర్యలు తీసుకుంటామని,ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అధికారులు సూచించారు. తెలిపారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు. షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో డిసెంబర్ 5న ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. జాబ్ మేళా కార్యక్రమానికి ఐటి ,ఐటియేతర 15 కంపెనీలు హాజరవుతాయని, డిగ్రీ, బీటెక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఐటిఐ డిప్లమా కోర్సులు చేసిన నిరుద్యోగ యువత జాబ్ మేళా కు హాజరు కావాలని అన్నారు. కంపెనీ ప్రతినిధులు విద్యార్థులను ఇంటర్వ్యూ నిర్వహించి వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత డిసెంబర్ 5న నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి 3 నుంచి 4 సెట్ల తమ రెస్యూమ్ కాపీలతో హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాను



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మంగళవారం టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం జరుగగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా గాజంగి నందయ్య పాల్గొన్నారు. ఈ మేరకు జగిత్యాల డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన గాజంగి నందయ్యాకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలు హాజరయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు, సీఎంలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు కృషి చేయాలని అన్నారు. మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు తొందర్లోనే పూర్తిస్థాయిలో నియమించాలని రాబోవు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించే విధంగా డిసిసి అధ్యక్షులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపిచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్‌కు శ్రీరామరక్ష

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గం మండలాల గ్రామ ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో మీ ఊరు అభివృద్ధిలో ముందు ఉండాలంటే ఎమ్మెల్యే బొజ్జు పటేల్,కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన గ్రామ అభివృద్ధి చెందుతుందని ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభ/త్వం ఏర్పడినప్పటినుండి ఇందిరమ్మ



ఇంటి నిర్మాణాల వల్ల సొంత ఇంటి కల నెరవేరడం,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత విద్యుత్,పేద ప్రజలు కడుపునిండా తినడానికి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ,ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న పేద ప్రజలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ ఇంకా ఎన్నో పథకాలు పేదలకు చేరుతాయని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఆలోచించి కాంగ్రెస్ పార్టీని బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని,కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు రమేష్,అంకం రాజేందర్,కావాలి సంతోష్, కదార్ల గంగా నరసయ్య, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి అమంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు చేరువగా ప్రావిడెంట్‌ఫండ్ సేవలు

**ప్రజాపక్షం/రామగిరి :** జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా: కె.గోవర్ధన్ లు అన్నారు.మంగళవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో ప్రయాస్ పై అవగాణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ముందుగా కమిషనర్ ఎన్ సి డబ్యు ఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 515 పి.పి.ఓ ఆర్డర్స్ ను పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సికేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.సిఎంపిఎఫ్ క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ పై



ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ పిఓలు పి.రాజేశం, ఎల్.రవిచంద్ర, ఫైనాన్స్ అధికారి భరత్, సిఎంపిఎఫ్ సిబ్బంది అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రెయిన్‌కు శస్త్రచికిత్స విజయవంతం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణంలోని ఆక్సిజన్ హాస్పిటల్ లో బ్రెయిన్ శస్త్ర చికిత్స జరిగి పేషెంట్ పూర్తిగా కోరుకున్నట్లు వైద్యులు తెలిపారు. నవంబర్ 16వ తేదీన అపస్మారక స్థితి లో ఉన్న చల్‌గల్ గ్రామానికి చెం దిన ఓ పెషేంట్ ను జగిత్యాల ఆక్సిజన్ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. వైద్య పరీక్షల అనంతరం సెరెబెల్లర్ హేమరేజ్ ( మెదడులో రక్తస్రావం గడ్డ కట్టడం)తో బాధపడుతున్నట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఎమర్జెన్సీ కేస్ కావడంతో కరీంనగర్ కు చెందిన న్యూరో సర్జన్ డాక్టర్ హనుమా నాయక్, అనస్థీషియా స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రెయిన్ శస్త్ర చికిత్స నిర్వహించారు. నాలుగు రోజులు వెంటిలేటర్ పై ఉన్న పేషెంట్ పూర్తిగా కోల్కున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా అనస్తీసియా స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మూడు గంటల పాటు ఆపరేషన్ చేశామని ఆపరేషన్ సక్సెస్ అయినట్లు తెలిపారు. ఇలాంటి క్రిటికల్ కేసుల్లో రికవరీ శాతం చాలా తక్కువగా ఉంటుందని అయితే తమ ఆక్సిజన్ హాస్పిటల్ లో ఆపరేషన్ జరిగి పేషెంట్ విజయవంతంగా రికవరీ అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## జగిత్యాల మండలంలో సజావుగా నామినేషన్ ప్రక్రియ



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా జనరల్ అబ్జర్వర్ జి.రమేష్ గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలనలో భాగంగా రెండవ విడత నామినేషన్ ల స్వీకరణ జరుగుతున్న జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం, చల్ గల్ కేంద్రాలను మంగళవారం రోజున సందర్శించి అక్కడ నామినేషన్ ల ప్రక్రియ తీరును అన్ లైన్ డేటా ఎంట్రీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నందుకు జగిత్యాల రూరల్ ఎంపిడివోను, ఆ కేంద్రాల ఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీలు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అభినందించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ జి.రమేష్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా అధికారులందరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఎంపిడివో ఎన్.రమాదేవి, సంబధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తపస్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కుమారస్వామి, రాజు

**ప్రజాపక్షం/కరీంనగర్ :** తపస్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడిగా గట్టు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా మూడావత్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లా తపస్ అధ్యక్షులు కట్ట రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, జిల్లా ఎన్నికల అధికారి అంబటి వేణు కుమార్ సమక్షంలో ఈ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి మరింత కృషి చేస్తామని తెలిపారు. సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ముందుంటామని, తమ ఎన్నికకు సహకరించిన యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితురాలికి రూ.2.46లక్షల బీమా చెక్కు అందజేత

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామానికి చెందిన దొబ్బల రజనీకాంత్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భార్య శాలినికి రూ.2,46,000 బీమా చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు అందజేశారు. రజనీకాంత్ గత మూడేళ్లుగా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తున్నారని, ఆయన మరణానంతరం నామినీకి ఈ మొత్తం మంజూరైందని కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రమేష్ తెలిపారు. ఈ మేరకు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితురాలికి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ డిఓలు కట్కూరి మల్లేశం, వైద మధుకర్ రావు, రాజు, నరేష్, మాజీ జడ్పిటిసి పిట్టల రవీందర్, మాజీ సర్పంచ్ సమ్మయ్య, ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్, సత్తిరెడ్డి, రమణారెడ్డి, మాజీ ఎంపిటిసిలు తిరుపతి నాయక్, లక్ష్మీ నారాయణ, మడుపు మోహన్ పాల్గొన్నారు.

# కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం దిగువ కొండగట్టు అభయాంజనేయ స్వామి గుడి ఆవరణలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ప్లాస్టిక్, పిల్లల బొమ్మలు ఇతర వస్తువులు అమ్ముకునే షాపులు సుమారు 20 వరకు ప్రమాదవషత్తు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమవడం చాలా బాధాకరమని, ప్రైవేట్ వ్యక్తుల వద్ద స్థలం అద్దెకు తీసుకొని చిన్న పిల్లల బొమ్మలు, ఇతర అట వస్తువులు అమ్ముకొని దుకాణదారులు ఉపాధి పొందుతున్నారనీ, అగ్ని ప్రమాదం వల్ల షాప్‌లోనివస్తువులు,ఇంటి సామానులు, సర్టిఫికెట్స్, భూమి పత్రాలు, పిల్లల పెళ్లి కోసం దాచుకున్న డబ్బులు, బంగారం కాలి బూడిద అయ్యాయని, కట్టు బట్టలతో వీరి కుటుంబాలు వీధిన పడ్డాయనీ, తెలంగాణ ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా ఉండి నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ ప్రజాఫంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రెండు నెలల కాలంలో సమ్మక్క,సారలమ్మ ఇతర జాతరలు, పండుగలు ఉన్న నేపథ్యంలో షాపుల నిర్వాహకులు లక్షల రూపాయలు అప్పులు చేసి పిల్లల ఆట వస్తువులు, బొమ్మలు కొనుగోలు చేశారనీ,షార్ట్ సర్క్యూట్ వల్ల అలాగే ప్రమాదం జరిగిన గంట తర్వాత ఫైర్ ఇంజన్ లు ఆలస్యంగా ఘటన స్థలానికి రావడం వల్ల చాలా దుకాణాలు అగ్నికి ఆహుతి అయ్యాయని, ఫైర్ ఇంజన్లు సకాలంలో వచ్చి ఉంటే ఇంతటి ఘోర ప్రమాదం జరిగి ఉండేది కాదనీ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వంస్పందించి ఒక్కో షాప్ నిర్వాహకులకు30 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగింది కాబట్టి విద్యుత్ శాఖ వారు కూడా బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం కే.రాజు, బి.సుధాకర్, కే.అంజయ్య పాల్గొన్నారు.

# దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపేలా క్రీడలు

## అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య




**ప్రజాపక్షం/నస్పూర్ :** దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. క్రీడల ద్వారా దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, క్రీడాకారులు నైపుణ్యం ప్రదర్శించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో అంధులు, బధిరులు, శారీరక దివ్యాంగులు, బుద్ధి మాంద్యం గల వారికి రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, జావెలిన్ త్రో, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వంపై అవగాహన

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనిరర్ కళాశాలలో మహిళా, శిశు, సంక్షేమ, వయోవృద్ధుల శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లింగ సమానత్వం, లింగ వివక్ష అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలపై హింసను ముగించడంలో పురుషుల పాత్ర, హింసను గమనించినప్పుడు స్పందించే విధానం, గృహహింస, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా నిలబడే బాధ్యత, మహిళల భద్రత, గౌరవం కోసం మద్దతు ఇవ్వటానికి ముందుండాలన్నారు. బీబీబీపీ స్కీమ్స్‌పై, సుఖన్య సమృద్ధి యోజన స్కీం, మిషన్ వత్స్యల స్కీంపై పుష్ప ఫైనాన్సియల్ లీటరసీ, సౌమ్య, కవిత జెండర్ స్పెషలిస్ట్‌పై వివరించారు. సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భాను, సఖి కేంద్రం సేవలు, హెల్ప్‌లైన్ నెంబర్లు వివరించారు. ప్రభుత్వకార్యాలయంలో పని చేసే మహిళ ఉద్యోగులపై ఏమైనా సమస్యలపై ఒక కమిటీని నియమించామని అనిత ఆధ్వర్యంలో ఈకమిటీ పని చేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజియొద్దీన్ అస్లాం, మురళి, అధ్యాపకులు, విద్యార్థులుపాల్గొన్నారు.

## మండల లెవల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండల లెవల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్, ఎడ్యుక్వెస్ట్ టాక్ కాంపిటేషన్ ఎంఈఓ బట్టు రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించగా మండలంలోని వివిధ పాఠశాలల మధ్య కాంపిటేషన్ నిర్వహించగా మండల లెవల్ విజేతలు స్పీచ్ కాంపిటేషన్‌లో పాఠశాలలు విజేతలుగా నిలిచాయి. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని 27 గ్రామపంచాయతీలు, 244 వార్డు స్థానాలకు నిర్వహించే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్లు నేటి నుండి స్వీకరించటం జరుగుతుందని ఎంపీడీఓ గంగుల సంతోష్‌కుమార్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 3 నుండి 5 వరకు నామినేషన్లు స్వీకరించబడుతాయని 17 న 7 నుండి 1 గంటల వరకు పోలింగ్, అనంతరం ఎన్నికైన వార్డు సభ్యుల సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందన్నారు. ఎన్నికైన సర్పంచ్, ఉసర్పంచ్, వార్డు సభ్యులకు అదేరోజు ధృవపత్రాలు అందజేయటం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు.

## చైనా మాంజా విక్రయంపై జిల్లాలో ప్రత్యేక తనిఖీలు

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్ :** జిల్లాలో చైనా మాంజా విక్రయాన్ని నిరోధించేందుకు జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.పతంగులు ఎగరేసే సీజన్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చైనా మాంజా వినియోగం,రవాణా,నిల్వ,విక్రయాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఈ తనికీలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు నిర్మల్ పట్టణంలోని కిరాణా దుకాణాలు,చిన్న పాటి వ్యాపార కేంద్రాలను సందర్శించి అక్కడ చైనా మాంజా నిల్వ లేదా విక్రయం జరుగుతోందా అని పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.దుకాణదారులకు చైనా మాంజా విక్రయం చట్టపరంగా నిషేధించబడిందని,దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టంగా తెలియజేశారు.పర్యావరణానికి హానికరంగా ఉండే ఈ మాంజా ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసే ఘటనలు అనేక ప్రాంతాల్లో నమోదవుతున్న నేపథ్యంలో,నిర్మల్ జిల్లా పోలీస్ తమ పరిధిలో ఈ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు సంకల్పబద్ధంగా చర్యలు చేపడుతోంది.పోలీసులు ప్రజలను కూడా అప్పమత్తం చేస్తూ చైనా మాంజా అమ్మకం,కొనుగోలు,ఉపయోగం వంటి వాటిని ఎక్కడ గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.పతంగులు ఎగరేసేటప్పుడు సురక్షిత మాంజానే ఉపయోగించాలి,చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీస్ అధికారులు సూచించారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పట్టణ ఎస్ఐ సంజీవ్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో ఎక్కవైన కోతుల బెడద

### పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** మోర్తాడ్ మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువ్వవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్‌లో ఉదయం నుంచి రాత్రి వరకు కోతులు ప్రయాణికులను భయపెడుతున్నాయి. అలాగే ఉదయం పూట జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలపై అటు ఇటు వచ్చి పోవు ప్రయాణికులపై ఎగబడుతున్నాయని స్థానిక ప్రజలు తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్ ముందు గల బ్రిడ్జిపై నుంచి ఉదయం పూట ప్రజలు వెళ్లడానికి జంకుతున్నారు. కాగా నిత్యం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వివిధ పనులపై ఎంతోమంది వస్తూ వెళ్తున్నారు. అక్కడ కూడా కోతుల బెడద ఎక్కవైందని అక్కడికి వెళ్లడానికి ప్రజలు భయపడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి, విద్యాశాఖ కార్యాలయానికి, వ్యవసాయ శాఖ కార్యాలయానికి, ఐకెపి కార్యాలయానికి వెళ్లాలంటే ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఈ కోతుల బెడదను ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కోతుల వల్ల ప్రజలు గజగజ వణుకుతూ ఆయా కార్యాలయాలకు తమ తమ పనులు చేసుకోవడానికి వెళ్తున్నారు. కానీ అధికారులు మాత్రం కోతుల చర్యలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు గ్రామంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కోతులను పట్టి అటవీ ప్రాంతంలో విడిచి పెట్టాలని స్థానిక ప్రజలు అటవీ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## ఎఫ్.బి.ఓలకు అటవీ, పక్షి సంపదపై క్షేత్రస్థాయి శిక్షణ




**పజాపక్షం/మామడ :** మామడ మండలంలోని దిమ్మదుర్తి రేంజ్ పరిధిలోని నల్దుర్తి గ్రామంలో గల చారిత్రక తూర్కం చెరువు, వెంగన్న చెరువు ప్రాంతాలను మంగళవారం నాడు 40 మంది శిక్షణ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు (ఎఫ్,బి.ఓలు) సందర్శించారు. అటవీ జీవవైవిధ్యం, సంరక్షణ పద్ధతులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంలో భాగంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించారు.ఈ సందర్శనలో భాగంగా,శిక్షణ పొందుతున్న ఎఫ్,బి.ఓలు అటవీ ప్రాంతంలో గల వివిధ రకాల వృక్ష జాతుల గుర్తింపు లక్షణాలను నిశితంగా పరిశీలించారు. స్థానిక వృక్షాల యొక్క భౌతిక లక్షణాలను(Morphological Fea tures) గమనించి,వాటి శాస్త్రీయ నామాలను (Scien tific Names) తెలుసుకున్నారు. తద్వారా అటవీ వనరులపై తమ పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకున్నారు. ముఖ్యంగా వెంగన్న చెరువు ప్రాంతంలో వలస,స్థానిక పక్షులకు అవాసంగా ఉన్న సరస్సు యొక్క ప్రాధాన్యతను శిక్షణార్థులకు వివరించారు. ఈ చెరువు వద్దకు తరచుగా వచ్చే 88 జాతుల పక్షుల వివరాలను, వాటి వలస మార్గాలను, పర్యావరణ వ్యవస్థలో వాటి పాత్రను సమగ్రంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ సంరక్షణలో ఎకో టూరిజం (పర్యావరణ పర్యాటకం) యొక్క ఆవశ్యకతను అధికారులు విపులంగా వివరించారు. పర్యావరణానికి నష్టం కలగకుండా, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా పర్యాటక కార్యకలాపాలను ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించారు. తెలంగాణ అటవీ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.వో (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్) శ్రీనివాసరావు,ఎఫ్.ఎస్.ఓ(ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్) శ్రీనివాస్, ఎఫ్.బి.ఓలు సరిత, లక్ష్మీ నారాయణ, రాజు సహా ఇతర అటవీ అధికారులు పాల్గొని శిక్షణార్థులకు మార్గనిర్దేశం చేశారు.




## నిర్మల్ డిపో నుండి అరుణాచలం, తిరుపతి బయలుదేరిన బస్సు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి అరుణాచలం యాత్ర బస్సు బయలుదేరింది. ఈ బస్సు 2వ తేదీ నిర్మల్ నుండి బయలుదేరి మరుసటి రోజు ఉదయం కాణిపాకం వరసిద్ధివినాయకుణ్ణి దర్శించుకొని అరుణాచలం వెళ్తుంది. అరుణాచలంలో దర్శనం గిరిప్రదక్షిణ చేసుకొని 4వ తేదీ రోజు తిరుపతి చేరుకుంటుంది.5వ తేదీ రోజు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం బయలుదేరి 6వ తేదీ జోగిలాంబాను దర్శనం చేసుకొని నిర్మల్ కు చేరుకుంటుంది. డిసెంబర్ 3వ తేదీ రోజు అరుణాచలంలో కార్తీక జ్యోతి వెలుగుతుంది కావున నిర్మల్ మండలం అక్కాపూర్ ఒకే గ్రామం నుండి 35 మంది ప్రయాణికులు ఈ బస్సును బుక్ చేసుకోవడం గమనార్హం. బస్సులో బయలుదేరుతున్న ప్రయాణికులకు డిపోమేనేజర్ శుభాకాంక్షలు తెలిపారు.

## డి.ఇడ్.పరీక్షకు 9 మంది గైర్హాజర్.. నిర్మల్‌లో ఎ.సి పర్యవేక్షణ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బాలో జరుగుతున్న డి.ఇడ్ మొదటి సంవత్సరం పరీక్షలకు 9మంది విద్యార్థులు గైరాజరయ్యారు.మంగళవారం జరిగిన పరీక్షకు మొత్తం 89 మంది విద్యార్థులకు గాను 80 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు.పరీక్ష కేంద్రాన్ని నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ (ఏ.సి) ముడారపు పరమేశ్వర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ను ఏర్పాటు చేయడంతో పాటు,విద్యార్థుల సౌకర్యార్థం మెడికల్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు.

## నందిపేట్‌లో సర్పంచ్ పదవికి నువ్వా నేనా

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్ పదవికి నువ్వానేనా పోటీ రసవత్తరంగా సాగుతుంది. ఈ గ్రామ పంచాయతీ జనరల్‌కు కేటాయించడంతో పోటాపోటీగా పావులు కదుపుతున్నారు. బుదవారం నామినేషన్లు ఉండడంతో మద్దతు దారులను సమీకరిస్తున్నారు. సర్పంచ్ కోసం మంద మహిపాల్, సిలిండర్ లింగం, మాన్పూర్ భూమేశ్వర్, ఉల్లి సుధాకర్ గౌడ్ లే కాకుండా పలువురు యువకులు ఉత్సాహం చూపుతున్నారు. ముందుగా వార్డు మెంబర్‌లను కూడగట్టుకుంటున్నారు. గ్రామంలో పద్మశాలి కులస్తులు, కాపు కులస్తులు, గౌడ్లు ఎక్కువసంఖ్యలో ఉన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ కావడంతో ఇంటిపన్నులు, వారాంతపు సంత ఉండడం, కొత్త భవన నిర్మాణాలకు డబ్బులు గుంజవచ్చని పోటాపోటీగా సర్పంచ్ కోసం తంటాలు పడుతున్నారు. ఈ విషయంలో ఓటర్లు బాగా ఆలోచిస్తున్నారు. సమస్యలు మాత్రం చాలా ఉన్నాయి. ముఖ్యంగా మురికి కాలువలు, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఎవరైనాసమస్యలు తీరుస్తేనే ఓట్లు వేస్తామని ఓటర్లు అంటున్నారు. రేపటి నామినేషన్ల పరిస్తితి ని బట్టి తెలుస్తుంది ఎందరు రంగంలో ఉంటారో...

## కంటి వైద్య శిబిరం, డిక్షనరీల పంపిణీ

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలంలోని కిసాన్‌నగర్‌లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంను వైద్యాధికారి డాక్టర్ పుణ్యరాజ్ ఆధ్వర్యంలో పరీక్షలు చేసి మోతిబిందున్న వారిని గుర్తించి శస్త్రచికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రికి తరలించామన్నారు. కార్యక్రమంలో రాంరాజ్‌గౌడ్, చాకు లింగం, జ్ఞానసాగర్‌రెడ్డి, దినేష్‌పటేల్, వంశీరెడ్డి పాల్గొన్నారు.

## వన్నెల్(బి)లో విద్యార్థులకు ప్రశంస

**ప్రజాపక్షం/బాల్కొండ :** తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల సాంస్కృతికోత్సవం పోటీలలో వన్నెల్(బి) పాఠశాల విద్యార్థులు పాల్గొని కథలు, కవితలు రాసి చిత్రాలను గీసి ధృవీకరణ ప్రశంసా పత్రాలను అందుకున్నారని గైడ్ టీచర్ వివేకవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఓసి ప్రభావిత గ్రామాలకు న్యాయం జరిగేనా?



**ప్రజాపక్షం/మందమర్రి:** ఆర్‌కె ఓసి ప్రభావిత గ్రామాల్లో ఈ నెల 3న జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణపై సామాన్య ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ పూర్తిగా ముగియకముందే ఆర్‌కె 4 గడ్డ ప్రాంత జనావాసాలు ఖాళీ చేయాలంటూ సింగరేణి యాజమాన్యం నుంచి ఒత్తిడి వస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు విస్తరణలో భాగంగా పరిహారం, పునరావాసంపై స్పష్టత లేకపోవడంతో నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 1983లో రామారావుపేట ఓసి ప్రారంభించినప్పుడు ఎకరాకు రూ. 3 లక్షలు, ఉద్యోగంతో పాటు దాదాపు 40 ఏళ్ల పాటు రైతులు సాగు చేసుకునే అవకాశం కల్పించారు. బందారుగూడెం పికె ఓసి సమయంలో ఎస్‌సి, ఎస్‌టిలు హైకోర్టును ఆశ్రయించడంతో 180 మందికి సంస్థ ఉద్యోగాలు కల్పించింది. మణుగూరులో ఓసి ప్రారంభం సమయంలో అప్పటి సిఎండి మహాపాత్ర రెండు ఎకరాలకు నాలుగు ఎకరాల భూమి, ఉద్యోగం, వ్యవసాయ సౌకర్యాలు కల్పించి రైతుల డిమాండ్లను నెరవేర్చారు. ప్రస్తుతం ఆర్‌కె ఓసి విషయంలో అధికారులు ఎలాంటి ప్యాకేజీ ఇస్తారనేది స్పష్టం చేయకుండా, ప్రజాభిప్రాయ సేకరణను ప్రభావిత గ్రామాల్లో కాకుండా దూరంగా నిర్వహించడంపై ప్రజలుఅనుమానాలువ్యక్తంచేస్తున్నారు. న్యాయం జరుగుతుందా లేదా అని వేచి చూస్తున్నారు.

### ఓసి ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లు పూర్తి

**రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ (ఫేజ్–2) పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ పనులను ఏరియా జిఎం రాధాకృష్ణ పర్యవేక్షించారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు ఓసి మహాలక్ష్మి కంపెనీ సమీపంలో జరగనున్న ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఆయన ముందుగానే పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ ఓపెన్ కాస్ట్ ద్వారా రామకృష్ణాపూర్ కు పూర్వ వైభవం వస్తుందని, ప్రతి ఒక్కరూ హాజరై తమ అభిప్రాయాలను తెలపాలని జిఎం కోరారు. ఎస్‌ఒటు జిఎం జివెల్. ప్రసాద్, డిజిఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 3వ విడత నామినేషన్ల స్వీకరణః

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామపంచాయతీ 3వ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ విడతలలో బోధన్, నిజామాబాద్ డివిజన్లలోని మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్‌ను అనుసరిస్తూ సజావుగా పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈనెల 3 నుండి 5 వరకు 3 విడతగా ఆర్మూర్ డివిజన్‌లోని ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ, భీమ్‌గల్, డొంకేశ్వర్, కమ్మర్‌పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలోని 165 గ్రామపంచాయతీలు, 1620 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించటం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామపత్రాలు దాఖలు చేయవచ్చని డిసెంబర్ 5 అని కలెక్టర్ సూచించారు. అన్ని కేంద్రాలలో హెల్ప్ డెస్కులు అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఎంసిఎంసి కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెల్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మంగళవారం సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనులపై అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఎన్నికలతో ముడిపడిన అంశాలను సంబంధించి ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, సూచనలను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంసిఎంసి కమిటీ మెంబర్ సెక్రటరీ పద్మశ్రీ తదితరులున్నారు.

## ‘ఖోఖో’లో ఎంజెపి విద్యార్థులకు స్వర్ణం




**ప్రజాపక్షం / హాజీపూర్ :** హాజీపూర్ మండలం గుడిపేట మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించారు. బెల్లంపల్లిలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో సోమవారం పిఎం శ్రీ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో వారు ఘనత సాధించారు. విజేతలను పాఠశాల ప్రిన్సిపల్, ఉమ్మడి జిల్లా ఆర్‌సిఒ సేరు శ్రీధర్ అభినందించారు. పిఇడి సురేష్, పిఇటి నాగేష్ పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో ఒకరు హత్య

### రోకలిబండతో మోది అన్నను చంపిన తమ్ముడు

### నిందితుడు అరెస్ట్



**ప్రజాపక్షం / మందమర్రి :** కుటుంబ కలహాల నేపథ్యంలో సొంత అన్నను తమ్ముడు రోకలిబండతో మోది దారుణంగా హత్య చేసిన ఘటన మందమర్రిలో చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శశిధర్ రెడ్డి మంగళవారం తెలిపారు. మందమర్రికి చెందిన మెండ్రపు గోపాల్, మెండ్రపు కుమార్ అన్నదమ్ములు. గోపాల్ నిత్యం మద్యం సేవించి గొడవ పడుతుండటంతో కుమార్ భార్య ఏడాది క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. దీనికి అన్నే కారణమని కుమార్ కక్ష పెంచుకున్నాడు. ఆదివారం రాత్రి గోపాల్ మరోసారి గొడవకు దిగడంతో ఆగ్రహించిన కుమార్ రోకలిబండతో అన్న తలపై బలంగా కొట్టాడు. దీంతో గోపాల్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్‌ఐ రాజశేఖర్ కేసు నమోదు చేయగా సిఐ దర్యాప్తు చేపట్టారు.

## క్వాలిటీలో శ్రీరాంపూర్ ఏరియా ప్రథమస్థానం

### జిఎం మునిగంటి శ్రీనివాస్

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, అభివృద్ధి పనుల సమగ్ర వివరాలను ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో ఏరియా ప్రగతిని వివరించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో శ్రీరాంపూర్ ఏరియా 75 శాతంతో బొగ్గు నాణ్యతలో సంస్థలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, క్వాలిటీ వారోత్సవాల ముగింపు సందర్భంగా సిఎండి చేతుల మీదుగా షీల్డ్ అందుకున్నట్లు తెలిపారు. నవంబర్ నెలలో 5,88,800 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 3,43,410 టన్నులతో 58 శాతం, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 42,41,900 టన్నుల లక్ష్యానికి గాను 33,75,756 టన్నులతో 80 శాతం ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. ఆర్కే న్యూటెక్ గని 113 శాతం ఉత్పత్తితో ముందంజలో ఉందన్నారు. ఓసి గనిలో రూ. 5.26 కోట్లతో 75 టన్నుల హైడ్రాలిక్ క్రేన్‌ను, సెక్యూరిటీ విభాగంలో రూ. 15 లక్షలతో నూతన కార్యాలయ భవనాలు, విశ్రాంతి గదులను ప్రారంభించినట్లు తెలిపారు. మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా ఇప్పటివరకు 3791 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందించామని, 275 మందికి రూ. 25 లక్షల చొప్పున ప్యాకేజీ, 20 మందికి ఎంఎంసి ద్వారా నెలవారీ పెన్షన్ సౌకర్యం కల్పించినట్లు వివరించారు. గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్, కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్‌ఐపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమిష్టి కృషితో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిఎం పిలుపునిచ్చారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌కు సన్మానం



**ప్రజాపక్షం /జన్నారం:** జన్నారం మండలం లింగయ్యపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి వనితశ్రీనివాస్ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున మండల విశ్వబ్రాహ్మణనాయకులుమంగళవారం సన్మానించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో ముందుండి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, గౌరవాధ్యక్షులు యశోద గురువయ్య, మండల అధ్యక్షులు వేయికండ్ల రవి చారి, రేండ్లగూడ అధ్యక్షులు లక్ష్మీనాచారి, ప్రధాన కార్యదర్శి బందోజీ లక్ష్మి నరసయ్య, కంచి నరసయ్య, శ్రీనివాస్, కిరణ్, హనుమాన్ శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## వరి సాగులో ‘కేజీ వీల్స్’ వాడొద్దు

**ప్రజాపక్షం / మందమర్రి :** యాసంగి వరి సాగులో దమ్ము చేయడానికి ట్రాక్టర్‌కు అమర్చే కేజీ వీల్స్‌ను వినియోగించరాదని మందమర్రి వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి రైతులకు సూచించారు. మంగళవారం మందమర్రి మండలంలోని సన్రోన్‌పల్లి గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజీ వీల్స్ వాడకం వల్ల భూమి పైపొర 1 నుంచి 1.5 అడుగుల లోతులో పెకిలిపోతుందని, దీనివల్ల నీరు, ఎరువులు పంటకు అందకుండా పోయి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూమి చౌడుబారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ట్రాక్టర్ రోటవేటర్ ఉపయోగించి దమ్ము చేయడం ద్వారా భూమి గుల్లగా మారి వేరు వ్యవస్థ బలపడుతుందని, పోషకాలు సమర్థవంతంగా వినియోగించబడతాయని వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించాలి



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** గత 25 రోజులుగా శాంతిఖని గనిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడంతో మంగళవారం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ ఆధ్వర్యంలో నాయకులు గనిలో పర్యటించారు. గనిలో రక్షణ, ఉత్పత్తి పరిస్థితులను పరిశీలించేందుకు వారు భూగర్భంలోకి దిగారు. ఈ సందర్భంగా దాగం మల్లేష్ మాట్లాడుతూ నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తిని త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు, కార్మికులకు సూచించారు. ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బియ్యాల వెంకటస్వామి, కాశీపేట 2 పిట్ కార్యదర్శి శ్రీనివాస్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మంతెన రమేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ పొట్ల రాయలింగు, మైన్స్ కమిటీ సభ్యుడు దాడి రమేష్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం / తాండూర్ :** సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కోరారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాండూర్, అచలాపూర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వీడియోలు పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్లపై చర్యలు తప్పవన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో 100 శాతం పోలింగ్ జరిగేలా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తాండూర్ సిఐ దేవయ్య, ఎస్‌ఐ కిరణ్ కుమార్ ఉన్నారు.

# సుంచనకోట అనురాధను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సుంచనకోట అనురాధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కోరారు. ఇందుకోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సుంచనకోట అనురాధ, రాధాకిషన్ గౌడ్‌తో కలిసి స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, సుంచనకోట అనురాధను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ శ్రేణులందరూ కలిసికట్టుగా, ఉమ్మడిగా కృషి చేయాలని అన్నారు. ఎడపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలం ఉందని, ఈ బలాన్ని ఓట్ల రూపంలోకి మార్చి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల విజయాన్ని సుగమం చేయాలని ఆయన సూచించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం



**ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ధర్మారం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పురోహితులు రవీందర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ క్రతువు కన్నుల పండువగా సాగింది. అంతకుముందు స్వామి వారి తలంబ్రాలు మంగళ వాయిద్యాలతో గ్రామం నుంచి ఉత్సవ కమిటీ సభ్యులు స్వామి వారి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారు గుట్టపై నుండి కళ్యాణ మంటపానికి మంగళ వాయిద్యాలు, మేళ తాళాలతో కళ్యాణ మండపానికి చేరుకున్నారు స్వామివారి కల్యాణాన్ని గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు దివాకరాచార్యులు, నవీనాచార్యులు, సత్యనారాయణ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలనకు ప్రత్యేక ప్రచారం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బేటి బచావో బేటి పడావో లో భాగంగా మంగళవారం బాల్య వివాహాల నిర్మూలనకు మండల అధికార బృందం ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని అన్నారు.బాల్య వివాహాలను అరికటడంలో అంగన్వాడీలు ముఖ్య పాత్ర వహించాలని సూచించారు.బాలికలకు 18ఏళ్లు,అబ్బాయిలకు 21 ఏళ్ల నిండక ముందు చేసే వివాహాల వల్ల తలెత్తే సమస్యలను ప్రజలకు వివరించాలని అన్నారు.సమాచారం అందించే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలత,ఎంపీడీవో రమాకాంత్,సీడీపీవో సరిత,మిషన్ శక్తి సవిత,తదితరులు ఉన్నారు.




## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని వినియోగించుకోవాలి

జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో కుటుంబ నియంత్రణ శిబిరం డిసెంబర్ 1నుండి వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఈ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని, అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి మంగళవారం పి.హెచ్.సి ఐలాపూర్ లో ఆశా డే సమావేశం తెలిపారు.గర్భిణీ మహిళల కు సేవలు ఏవిధంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని,వారికి సూచించారు.గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.అలాగే తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వైద్యులు, ఆశవర్కర్,ఏ.ఎన్.ఎం సూపర్ వైజర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. పురుషులకు మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. వైద్యురాలు సమీనా,సూపర్వైజర్ ధనుంజయ్,నాగభూషణ్, ఫార్మాసిస్ట్,ఏ.ఎన్.ఎం లు, ఆశ కార్యకర్తలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ :** హైదరాబాద్ వేదికగా జరగనున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి పిలుపునిచ్చారు. నగరంలోని ముకుందాల మిశ్ర భవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మంగళవారం మహాసభ కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ 2026 జనవరి 25 నుంచి 28 వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు జరుగుతాయని తెలిపారు. తెలంగాణలో మొదటిసారి జరుగుతున్న ఈ సభలకు దేశం నలుమూలల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతారని వివరించారు. మహిళలు పోరాడి అనేక చట్టాలు సాధించుకున్నారని, అయితే ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మహిళలు, దళితులు, మైనారిటీలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాబోయే కాలంలో చేపట్టాల్సిన పోరాటాలు, సంస్థ బలోపేతంపై మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి చేని రోజా, జిల్లా కమిటీ సభ్యులు యు.లక్ష్మి , నాగమణి, మానస, కనకలక్ష్మి , రజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ముఖ్యం... హామీలను నెరవేర్చుటయే లక్ష్యం...

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఇచ్చిన హామీలు నెరవేర్చుటయే లక్ష్యంగా ప్రజారోగ్యమే ముఖ్యంగా పని చేస్తున్నానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. మంగళవారం నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ పరిధిలోని నాగారం డంపింగ్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం డంపింగ్ యార్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బయోమైనింగ్ ద్వారా శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగేలా చేశామన్నారు. రెండు యంత్రాల సాయంతో బయో మైనింగ్ పద్ధతిలో పాత చెత్తను వేరుచేసి, శుభ్రపరిచి, భూమిని తిరిగి ఉపయోగించుకునేలా చేస్తారన్నారు. నిజామాబాద్ నగర అవసరాల నిమిత్తం 3,51,500 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేసే ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందన్నారు. ఈ చర్యలతో చెత్త శుభ్రపడి, నాగారం డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. నిజామాబాద్ ప్రజలకు, నాగారం ప్రజలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన ఇందూరు లక్ష్యం దిశగా పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## విరించి స్వప్నికను అభినందించిన మంత్రి శ్రీహరి



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి రంగు విరించి స్వప్నికను మంగళవారం తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. విరించి స్వప్నిక ఇటీవల హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించింది. అంతకుముందు అంతర్జాతీయ వేదికపై షార్జాలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారత్ కు ప్రాతినిధ్యం వహిస్తూ 4 బంగారు పతకాలు సాధించింది.స్వప్నిక ప్రతిభను సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ద్వారా తెలుసుకున్న క్రీడామంత్రి శ్రీహరి మంగళవారం హైదరాబాద్ లోని తన కార్యాలయానికి పిలిపించారు.రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ వేదికలపై స్వప్నిక విజయాలను స్వయంగా తెలుసుకున్న మంత్రి స్వాప్నికను అభినందిస్తూ రాబోవు టోర్నీలలో ఆమెకు అన్నివిధాలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో అరుదుగా ఎంచుకునే పవరలిఫ్టింగ్ క్రీడలకై స్వప్నిక ను ప్రోత్సాహించిన ఆమె తల్లిదండ్రులు రంగు వెంకటరమణ,శ్రీలతలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

## వెన్నంటే ఉండి సేవ చేస్తా ఆశీర్వదించండి



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** రాఘవపేట గ్రామ ప్రజలకు ఎల్లవేళలా వెన్నంటే ఉండి సేవ చేస్తానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తోట శ్రీనివాస్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంగళవారం విశ్వ బ్రాహ్మణ సంఘం ముస్లిం మైనార్టీ సంఘ సభ్యులను కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, మైనార్టీ సంఘ సభ్యులతో పాటు మాజీ ఉప సర్పంచ్ ఆమీనుద్దీన్, బైరి రవికుమార్, లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

## అధికారం కోసం కాదు ఆశయాల సాధనకు కృషి చేస్తా

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** అధికారం కోసం కాకుండా గ్రామ ప్రజల ఆకాంక్ష,ఆశయాల సాధనకు కృషి చేయడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని మల్లాపూర్ బిజెపి సర్పంచ్ అభ్యర్థి గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వచ్చారని గ్రామ ప్రజలు పట్టం కట్టి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈయన వెంట మద్దతుదారులు శ్రీనివాసరెడ్డి, రమేష్ రెడ్డి, శివ సురేష్ రాకేష్ శేఖర్ రాజేందర్ తదితరులున్నారు.

## ఉత్తమ సేవా,ప్రతిభ అవార్డుల దరఖాస్తుల స్వీకరణ రద్దు

జిల్లా ఇంచార్జి మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఉత్తమ సేవా/ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా (ఇంచార్జ్) మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, ఫెలిసిటేషన్ 2025 క్రిస్మస్ వేడుకల కోసం ప్రెస్ నోట్ జారీ చేయడం తక్షణమే నిలిపివేయబడుతుందని, అధికారిక స్పష్టత వచ్చిన తర్వాత తదుపరి సూచనలు జారీ చేయబడతాయి అని మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ తెలియచేసినందున ఈ రోజు అనగా తేది.02.12.2025 న ప్రచురితమైన ఫెలిసిటేషన్ 2025 క్రిస్మస్ వేడుకల అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ (ఇంచార్జ్ ) అధికారి పి.నరేష్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కొండగట్టు ప్రమాద బాధితులకు వర్తకసంఘం చేయూత

## నగదు, బట్టలు, సామాగ్రి అందజేత

**ప్రజా పక్షం/మల్యాల :** ఛాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) జగిత్యాల,హోల్సేల్ అండ్ రిటైల్ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. ముఖ్యఅతిథిగా జగిత్యాల డిఎస్పి రఘు చందర్ హాజరై బాధితులకు బట్టలు,వంట సామాగ్రి అందజే శారు.డీఎస్పీతో పాటు వర్తక సంఘం అధ్యక్షులు కమాటల శ్రీనివాస్, ఉటూరి నవీన్ లు, వర్తకులు బాధితులను పరా మర్శించి వారికి అండగా జగిత్యాల వర్తకులు ఉంటారని అభయమిచ్చి సర్వము కోల్పోయి నిరాశ్రయులైన ఎనిమిది కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున నగదు డిఎస్పి చేతుల మీదుగా అందజేశారు. అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30 కుటుంబాలకు ఒక లక్ష రూపాయల విలువ గల బట్టలు, స్టీలు సామాగ్రి అందజేయడం జేశారు.ఈ సందర్భంగా కమాటాల శ్రీనివాస్, నవీన్ లు మాట్లాడుతూ ఇలాంటి దురదృష్టకర సంఘటన బాధాకరమైన విషయ మని మాకు చేతనైన సహాయాన్ని అందజేస్తున్నామని, మేము అందజేసిన నగదు ద్వారా మళ్లీ చిరు వ్యాపారాన్ని కొనసాగించుకొని జీవితాలను ముందుకు వెళ్ళే ప్రక్రియ కు తోడ్పడాలని కోరారు. ప్రజలంతా ఆన్లైన్ వ్యాపారాలను ప్రోత్సహించకుండా స్థానిక వ్యాపారులను ప్రోత్సహించా లని, స్థానిక అవసరాలకు స్థానిక వ్యాపారులు మాత్రమే పెద్ద మనసుతో సహకరిస్తారని, కార్పొరేట్ వ్యాపార సంస్థలు లాభార్జన ధ్యేయంగా పనిచేస్తాయని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదని వారు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల డివిజనల్ పోలీస్ అధి కారి రఘు చందర్ మాట్లాడుతూ జగిత్యాల వర్తక సంఘం వారు, వారి అనుబంధ భాగస్వామ్య సంఘాల సహకా రంతో ఇంత పెద్ద ఎత్తున బట్టలు తదితర సామాగ్రి అంద రికీ అందజేయడమే కాకుండా నగదు రూపేనా కూడా పూర్తిస్థాయిలో నిరాశ్రయులైన ఎనిమిది కుటుంబాలకు ఆర్థికంగా సహకరించడం అభినందనీయమని పేర్కొ



న్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీని వాస్ , జగిత్యాల జిల్లా ఏజెన్సీస్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ అసో సియేషన్ అధ్యక్షులు వూటూరి నవీన్, జగిత్యాల హోల్ సేల్ అండ్ కిరాణా వర్తక సంఘ అధ్యక్షులు శీల శ్రీనివాస్, ఇత్తడి అండ్ స్టీల్ వ్యాపారుల సంఘ కార్యదర్శి ఉప్పుగండ్ల రవీం దర్ , గరిపెల్లి సంపత్ కుమార్, జిల్లా రంజిత్ భోనగిరి వాసు (ఫర్టిలైజర్స్), అయిండ్ల రాజిరెడ్డి, సూర రంజిత్, కోటగిరి సంజయ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహిత ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం...

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో ఎస్.ఎ1 ఫలితాలలో ప్రతిభ చూపి మొదటి, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థు లకు ప్రాణహిత ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు డిక్షనరీలను, మొమెంటోలను బహుమతు లుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర చారి గారు, ఉపాధ్యాయ బృందం, ట్రస్టు సభ్యులు మోతె దేవి రెడ్డి, గంప నాగేంద్రం, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, మద్దికుంట లక్ష్మణ్, లింగా సుదర్శన్, టి సుధాకర్ రావు, నలిమెల సత్యం, బొమ్మకంటి రమేశ్, అశోక్, డా.కందుకూరి అరుణ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. అంతేకాకుండా భవిష్యత్తులో కూడా చదు వులో పోటీపడి మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఇదే కార్యక్ర మంలో తానా అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అంద జేసి, ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయులు నర్ర అంజన్‌రెడ్డి, బీకు నాయక్‌లను సన్మానించి, అభినందించారు.




## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ సిహెచ్ గణేష్




**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం శాంతి భ ద్రతల దృష్ట్యా ప్రశాంత వాతా వరణం కొనసాగడానికి, ప్రజలు అనవసరంగా రోడ్లపై గుమికూ డడం మీటింగ్ లో పెట్టడం నిషే ధించినట్లు తెలిపారు. పోలీస్ యాక్ట్–1861 నిబంధనలు అమ ల్లో ఉంటాయని ఎస్ ఐ గణేష్ ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. ప్రజా జీవనాన్ని అంత రాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్య కైనా సహించదు లేదని" స్పష్టం చేశారు. అలాగే 30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయని అన్నారు.

## కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవాలి

### మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



**ప్రజాపక్షం/బోధన్:** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవాలని మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జలాల్‌పూర్ గ్రామానికి చెందిన సంపంతి సునీత, నాగరాజులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర ఆగ్రో ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్, మాజీ డీసీ సీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో స్థాని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోల్తా పడిన మినీ వ్యాన్.. తప్పిన ప్రమాదం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** కుక్క అడ్డు రావడంతో ఓ మినీ వ్యాన్ బోల్తా పడిన ఘటన మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామా బాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న మినీ వ్యాన్ ఎడపల్లి మండలం ధూపల్లి గేట్ వద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడింది. మినీ వ్యాన్ కు కుక్క అడ్డు రావడంతో మినీ వ్యాన్ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయగా వ్యాన్ పల్టీ కొట్టి రోడ్డుపై పడిపోయింది. ఈ ఘటన సమయంలో మినీ వ్యాన్ లో డ్రైవర్ మాత్రమే ఉండటం, డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



స్థానికులు మినీ వ్యాన్ ను రోడ్డు పై నుంచి పక్కకు జర పడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తలేదు. డ్రైవర్ ను చికిత్స నిమిత్తం స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

## సుంచనకోట అనురాధను అత్యధిక మెజార్టితో గెలిపించాలి

### ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సుంచన కోట అనురాధను అత్యధిక మెజా ర్టితో గెలిపించాలని ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కోరారు. ఇందుకోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయా లని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సుంచనకోట అనురాధ, రాధాకిషన్ గౌడ్‌తో కలిసి స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా



ఆయన వారితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని, సుంచనకోట అనురా ధను భారీ మెజార్టితో గెలిపించేం దుకు కాంగ్రెస్ శ్రేణులందరూ కలి సికట్టుగా, ఉమ్మడిగా కృషి చేయా లని అన్నారు. ఎడపల్లి మండ లంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలం ఉందని, ఈ బలాన్ని ఓట్ల రూపంలోకి మార్చి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల విజయాన్ని సుగమం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ :** బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని, అన్ని రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. స్నేహిత 2 అవగాహన కార్యక్ర మంలో భాగంగా మంగళవారం తిమ్మాపూర్, గన్నేరువరం కెజిబివి పాఠశాలలను ఆమె సంద ర్శించారు. ఈ సందర్భంగా స్నేహిత కార్యక్రమం ప్రాముఖ్యత, గ్రీవెన్స్ బాక్స్ గురించి విద్యార్థిను లకు అవగాహన కల్పించారు.

## సంక్షేమ పథకాలపై మక్కువతోనే చేరికలు



**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో మంగళవారం తీగల ధర్మారం గ్రామానికి చెందిన బీ ఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు.తీగల ధర్మారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ పందిరి అశోక్,గుళ్ల గంగన్న,మహమ్మద్ శంషోద్దీన్, రషీద్ వారి అనుచ రులకు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పి మంత్రి లక్ష్మణ్ కుమార్ పార్టీ లోకి ఆహ్వానించారు. మంత్రి అడ్లూరి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు, అభివృద్ధి కార్య క్రమా లకు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా కృషిచేయాల్సిందిగా పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు సంగనబట్ల దినేష్,ఎఎంసి వైస్ చైర్మన్ సంగ నర్సిం హులు,పార్టీ పట్టణ అధ్యక్షులురాజేష్, నా యకులు సింహరాజు ప్రసాద్,జంగిలి ప్రభాకర్,గంధం గంగన్న, దాసరి పురుషోత్తం, జంగిలి రవీందర్, అంకుస్,చాంద్ పాషా, రాజేష్ పాల్గొన్నారు.